

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

05 మార్చి ,2025 బుధవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### కలెక్టరేట్ వద్ద పాడి రైతుల ధర్నాను

# జయప్రదం చేయండి



**భువనగిరి-నవభూమి** :మదర్ డైరీ ఆస్తులను అమ్మొద్దని , పాల రైతులను ప్రభుత్వం గ్రాంట్స్ ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటురి బాలరాజు గౌడ్ కోరారు. మంగళవారం రోజున భువనగిరి మండలం లోని నందనం, అనాజిపురం గ్రామాలలోని పాల సహకార సంఘాల వద్ద పాల రైతుల ధర్నా నీ జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించి, మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మదర్ డైరీకి చెందిన పాల రైతులకు 6 పాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని,విజయ డైరీ కి చెందిన పాల రైతులకు అక్టోబర్, నవంబర్ మరియు ఫిబ్రవరికి సంబంధించిన 2 బిల్లులు మొత్తం 4బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పెండింగ్ పాల బిల్లులని చెల్లించాలని డిమాండ్ చేశారు. మదర్ డైరీ పరిధిలోని 24చిల్లింగ్ సెంటర్స్ 435 పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలు సుమారు 50,000 వేల కుటుంబాల ద్వారా రోజుకు 1,15000 లీటర్ ల పాలు సేకరిస్తున్నారని , విజయ డైరీ పరిధిలో రూ.5000 వేలకు పైగా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాల నుండీ సుమారు 70,000 కుటుంబాల ద్వారా రోజుకు 3,50,000 లీటర్ ల పాలను సేకరిస్తున్నారని, మదర్ డైరీ పరిధిలో పాల రైతులకు రూ.25 కొట్ల పెండింగ్ బిల్లులు ఉన్నయని, రూ.34కోట్ల సంస్థ అప్పుల్లో కూరుకు పోయిందిఅని ,నష్టాల్లో నడుస్తున్న సంస్థను గట్టేకించాలంటే సంస్థ ఆస్తులను అమ్మి అప్పులు తీరుస్తామని మదర్ డైరీ చైర్మన్ ప్రకటించడం అన్యాయం అని అన్నారు. విజయ డైరీ పరిధిలో ని రైతులకు 60 కోట్ల పెండింగ్ బిల్లులు బకాయిలు ఉన్నాయని, విజయ డైరీ, మదర్ డైరీ సంస్థల నుండి సుమారు 85 కోట్ల రూ" పెండింగ్ పాల బిల్లులనీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మదర్ డైరీ సంస్థ ఆస్తులను అమ్మడాని రైతు సంఘం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు ప్రభుత్వం పాల రైతులకు గ్రాంట్స్ ఇచ్చి ఆదుకోవాలని మార్చి 11న భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పాల రైతుల ధర్నా లో వెలదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . మాజీ నీటి సంఘం చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించడం విదేశాల నుండి పాలను , పాల పొడిని దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు నష్టపోతున్నారని విదేశీ పాల దిగుమతుల మీద టాక్స్ లు పెంచి పాల ఉత్పత్తుల నీ ఆపాలని దేశీయ పాల రైతులకు ప్రోత్సాహకాలు కల్పించి పాడి పరిశ్రమను అభివృధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మన్ ఏదునూరి మల్లేశం , ఏదునురి నరేష్ , పి అంజయ్య పాల సంఘం కార్యదర్శి తోటకురి మల్లేశం , పి వెంకటేష్ , బి సాంబయ్య , రయపురం రాజు, పి జహంగీర్ లు పాల్గొన్నారు .

### మీ సేవలో ప్రజలకు ఇబ్బందులు

# కలగకుండా సేవలందించాలి



**భువనగిరి-నవభూమి** :ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని మీసేవ నిర్వాహకులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వంకు మధ్య వారధి మీసేవ అని అన్నారు. ఇందులో భాగంగా వికలాంగుల కొరకు నూతనంగా వచ్చిన యూనిక్ డిజేబులిటీ ఐడెంటిటీ కార్డు పోర్టల్ పై చర్చించారు. మీ సేవలో చేసే దరఖాస్తులు ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని, అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మీసేవ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయికుమార్, జిల్లాలోని మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాల దినోత్సవం





# 5 నుండి సీపీఎం పోరుయాత్ర




**భువనగిరి-నవభూమి** :యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మార్చి 5 నుండి 30 వరకు ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుయాత్రను నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో సమస్యలను అధ్యయనం చేస్తూ మార్చి 5 నుండి 30 వరకు సీపీఐ(ఎం) నాయకత్వం గ్రామీణ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరుయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా కనీసం జిల్లాలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయని, ముఖ్యంగా ఇప్పటికీ బస్వాపూర్ రిజర్వాయర్ పనులు పెండింగ్ లో ఉన్నాయని రిజర్వాయర్ పూర్తి చేయడం కోసం రూ.300 కోట్లు ఖర్చు చేస్తే తప్ప అది పూర్తి కాదు అని వారు అన్నారు. రిజర్వాయర్ ద్వారా నీళ్లు కింది భాగానికి పంపిస్తే భూగర్భ జలాలు పెరిగి రైతాంగానికి సాగునీరు అందుతుందన్నారు. గంధంమల్ల రిజర్వాయర్ కు నిధులు మంజూరు అయినవని చెబుతున్న ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూసి ప్రక్షాళన విషయంలో జిల్లా ప్రస్తావన లేదు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసి పునర్జీవం శుద్ధికరణలో ఎస్టిపి పాయింట్లు ఎక్కడ ఏర్పాటు చేస్తారో గుర్తించ లేదని కనీసం జిల్లాలో నాలుగు పాయింట్లు అవసరమని వారు అన్నారు. పిలాయిపల్లి కాల్వ పైన ధర్మారెడ్డిపల్లి కాల్వ పైన సంగెం వద్ద నెమలి కాల్వ వద్ద ఎస్టిపి నాలుగు చోట్ల పాయింట్లు పెట్టాలని వారు సూచించారు. మూసి ప్రక్షాళనకు నిధులు కోరడంలో కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావడంలో బిజెపి కేంద్రమంత్రులు రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని వారు అన్నారు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తే కేంద్రం నుండి నిధులు వస్తాయని దీనిపై పాలక ప్రభుత్వాలు స్పందించడం లేదని, బీబీనగర్ కేంద్రంగా ఉన్న ఎయిమ్స్ లో ఇప్పటికీ పూర్తి స్థాయి వైద్యం అందడం లేదని పాలకుల నిర్లక్ష్యంతో ఏమ్స్ పనులు నత్తడకన నడుస్తున్నాయని ఎయిమ్స్ ను ఎప్పుడు పూర్తి చేస్తారో తెలపాలని ఎయిమ్స్ పై అఖిలపక్ష పార్టీలతో సమావేశం జరపాలని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో సమస్యలు పెరిగాయని ప్రజల వ్యక్తిగత సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు, అనేక ప్రభుత్వ పథకాలు అమలు జరగడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని వారు అన్నారు. పోరుబాట ద్వారా వచ్చిన సమస్యలను మార్చి 27 28 29 తేదీలలో మండల తాసిల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు. ఏప్రిల్ రెండో వారంలో జిల్లా కలెక్టరేట్ ముందు 48 గంటల మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారు అన్నారు. జిల్లాలో అనేకచోట్ల పంటలు ఎండిపోయి రైతులు పెట్టుబడి పెట్టి ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ. 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్ ఉన్నారు.



సిపిఎం ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో
ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజాపోరు

# చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అంగన్వాడి టీచర్స్ అరెస్టు










**మిర్యాలగూడ నవభూమి, మార్చి 4:-**రాష్ట్రంలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకులను వివిధ పోలీస్ స్టేషన్లలో పోలీసులు మంగళవారం ఉదయం అరెస్టు చేశారు. మిర్యాలగూడ పట్టణంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ (సిఐటీయు) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతిలను అరెస్టు చేసి మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్స్ కు గత 10 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని, దీంతో వారు ఇబ్బంది పడుతున్నారని, మినీ అంగన్వాడీ టీచర్స్ పదోన్నతులు కల్పించాలని, గతంలో సమ్మె విరమణ సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆయా డిమాండ్లతో చలో హైదరాబాద్ నిర్మిస్తున్నారని తెలిపారు. న్యాయమైన కోర్కెలతో ఆందోళన చేపట్టగా అప్రజాస్వామికంగా అరెస్టు చేసినట్టు ఆరోపించారు. అరెస్టులతో తమ ఆందోళనలను అడ్డుకోలేరని వారన్నారు. మండల యూనియన్ నాయకులు ప్రమీలను టూ టౌన్ పోలీసు స్టేషన్లో, వేములపల్లి పోలీస్ స్టేషన్లో నలుగురిని, వాడపల్లి పోలీస్ స్టేషన్లో 9మందిని, మాడ్గులపల్లి స్టేషన్లో ముగ్గురిని అరెస్టు చేసి ఉంచారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తు పై విడుదల చేశారు.

# ఘనంగా శతకటాభిషేకం

## శతకటాభిషేకంలో పాల్గొన్న మహిళ భక్తులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 04 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మూడు గ్రామాల ఆరాధ్య దైవమైన గంగ పార్వతీ సమేత బసవ లింగేశ్వర స్వామి కళ్యాణ రథోత్సవాల్లో భాగంగా మంగళవారం శతకటాభిషేక కార్యక్రమం ఘనంగా ఈ సందర్భంగా మహిళా భక్తులు స్వామి వారికి స్థానిక కోనేటి నుండి ఘటాలతో నీటిని తెచ్చి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి , ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటిపురుషోత్తం ,సిద్ధగోని మహేష్ ,నోముల యాదిరెడ్డి మహేష్ ,కొండమడుగు చంద్రయ్య ,కప్పల ప్రేమ్ కుమార్ ,జింకల జై సూర్య ,గాజుల కళావతి ,ఒంటెద్దు యాదయ్య ఉత్సవ కమిటీ సభ్యులు రుద్ర బాలరాజ్, గోదాసు శీను, సురపల్లి అంజయ్య , ఇట్ట మోనిపాండు ,జక్కి రమేష్, గోదాసు యాదగిరి, మైల శీను , బొడ్డు బాలయ్య, మైసయ్య ,వెంకటేష్ ,నరసింహ, లక్ష్మీనరసింహ, రంగయ్య ,నాగేష్, తదితరులు ఉన్నారు.

# శాస్త్రదృక్పథాన్ని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి

## డాక్టర్ రాజు





**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 28:-** విద్యార్థుల్లో సరైన మౌలిక వస్తు లేక రానురాను శాస్త్ర దృక్పథం లోపిస్తుందని సరైన శాస్త్రీయత అలవర్చుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే భారతదేశం మరింత అభివృద్ధి చెందగలదని సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్సు దినోత్సవం పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక స్థానిక మిర్యాలగూడలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సైన్స్ డే ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో విద్యపై ఎక్కువగా ఖర్చు పెడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుంటుంటే సాంప్రదాయాల పేరుతో నానాటికీ మూఢ విశ్వాసాలు పెరుగుతున్నాయని మూఢ విశ్వాసాలు నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో పరిశోధన శాల లను నిర్మించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసినప్పుడే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. తదనంతరం జన విజ్ఞాన వేదిక నిర్వహించిన జీవ పరిణామం మనిషి పుట్టుక అనే వ్యాసరచనలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటో ప్రశంస పత్రాలు అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు జె.కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, చీదెళ్ల యాదయ్య, సాంస్కృతిక సారధి కళాకారులు ఆర్వి ప్రతాప్, సలాకర్, పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 04 :**ఈనెల 5 నుండి ప్రారంభమవుతున్న ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేస్తామని చీఫ్ సూపర్ రెండెంట్లు వి.జ్యోతి, ఎన్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెండు సెంటర్ల ద్వారా ఇంటర్ ఎగ్జామ్ లను నిర్వహిస్తున్నామని వారు అన్నారు. అందులోప్రభుత్వ జూనియర్ కళాశాలలో 262 మంది విద్యార్థులు అలర్ట్ అయ్యారని అయ్యారని అందులో బాలికలు 157, బాలురు 105 ఉన్నారని తెలుపగా మోడల్ స్కూల్ లోని 309 మంది విద్యార్థులు గాను బాలురు 117 బాలికల 192 మంది పరీక్ష రాస్తున్నారని వారు తెలిపారు. ఉదయం 8:45 వరకు పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని వారు సూచించారు విద్యార్థుల వెంట ఎలాంటి ఎలెక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని చేతి గడియారాలు కానీ తీసుకురాకూడదని వారు అన్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లన్నీ పూర్తి చేసి సర్వం సిద్ధం చేస్తామని వారు తెలిపారు.



# ఘనంగా స్వపరిపాల దినోత్సవం

## స్వపరిపాల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 04 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో బోధనలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో సమావేశ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య, అచ్చయ్య, అనిత ,రాధా రాణి, కృష్ణ, బ్రహ్మచారి, రమాదేవి, స్వర్ణలత ,తదితరులు ఉన్నారు.

# శ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామికి ఘనంగా క్షీరాభిషేకం

## పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ దంపతులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 04 :**భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కుల గ్రామంలోని గల శ్రీ శ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దంపతులు కోట పుష్పలత మల్లారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాంగ స్వప్నం, పుణ్యాహవాచనం, క్షీరాభిషేకం పుష్పలంకరణ సహస్రనామార్చన మహా నైవేద్యం తీర్థప్రసాద గోష్టి, విశ్వస్కీను ఆరాధన, అంకురార్పణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాక నరసింహ యాదవ్ అధ్యక్షులు కోట అంజిరెడ్డి, గౌరవ సలహాదారు గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు ,నూకల లింగస్వామి యాదవ్ ,సభ్యులు కోట భూపాల్ రెడ్డి ,మట్టిపల్లి ఐలయ్య యాదవ్, మల్కోజు వేణుగోపాలాచారి ,మంచాల నవీన్ ,నెల కంటి లింగస్వామి యాదవ్, చుక్క దిలీప్, కోట సత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి, కట్కూరి వెంకటేష్ ,బోయపల్లి పురుషోత్తం రెడ్డి కోట లత ,చుక్క మంజుల, కర్నాటి భార్గవి, పట్నం పారిజాత,తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి టీచర్స్ అరెస్టు అక్రమం

## టీచర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు తుమ్మల

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 4:-** అంగన్వాడి టీచర్స్ అరెస్టు అక్రమం, అన్యాయమని టీచర్స్ హెలోర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. అంగన్వాడి సమస్యల పైన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్, కమిషనర్ లకు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేవలం వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. మినీ అంగన్వాడి కేంద్రాలలో పది నెలల నుండి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారని, సమస్యలను వినతిపత్రం ద్వారా తెలియజేయాలని ఆనుకున్నామన్నారు. దీనికి ముందస్తుగా పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లను సిఐటియు నాయకులను అరెస్టు చేస్తున్నారు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ అధికారులతో కూడా మాట్లాడటం జరిగిందని, ఎవరు పోలీస్ స్టేషన్ లో ఉండవలసిన అవసరం లేదు అందరూ వెళ్లిపోవాలన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**చండూరు-నవభూమి :** :చండూరు మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనము, అంకురార్పణ, మంటపారాధన, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో స్వామి, అమ్మవార్లకి ధరింపజేసే పట్టు వస్త్రాలను 50జతల ఎద్దుల శకటము( ఎద్దుల బండి)పై సృష్టించి బ్రహ్మాండమైన ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో, భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఏర్పాటులు పూర్తి..

**భువనగిరి-నవభూమి :** :మార్చ్ 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, మార్చ్ 6వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రమణి తెలిపారు. జిల్లాలో మొత్తం 29 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఆ కేంద్రాలకు ఇప్పటికే చీఫ్ సూపరింటెండెంట్ లను, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లను నియమించి వారికి ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తో సమావేశం ఏర్పాటు చేసి పరీక్ష లను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి సిట్టింగ్ స్క్వాడ్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు, పరీక్ష లకు సంబందించిన క్వశ్చన్ పేపర్ కేంద్రాలకు సంబందించిన పోలీస్ స్టేషన్ స్టోరేజ్ లకు పంపించామని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రములో సీసీ కెమెరా నిఘా లో నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాలకు ఎటువంటి మొబైల్ ఫోన్, ఎటువంటి గడియారం లను అనుమతి లేదని అన్నారు. పరీక్షా కేంద్రానికి 15 నిమిషాల ముందే చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఆందోళనకు గురికావొద్దని ప్రశాంతమయిన వాతావరణం లో పరీక్ష లు వ్రాయాలని తెలపారు. ఎవరయినా మానసిక ఆందోళనకు గురైయితే టెలిమనస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 సంప్రదించాలని తెలిపారు.

## చిన్నారులే.. ఉపాధ్యాయులుగా, అధికారులుగా..!

**పెద్దవూర-నవభూమి :** : మండలం లోని పొట్టేవాని తండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. చిన్నరులే ఉపాధ్యాయులుగా పరిపాలకులుగా ఒక రోజు తమ విధులను నిర్వర్తించారు. పాత్రలో వారికి ఎదురైనా పరిస్థి తులు సంఘటనలు, సమస్యల గురించి వేదికపై పంచుకోవటం జరిగింది. రాబోయే భావిజీవితంలో తము ఉన్నత అధికారులుగా, రాజకీయ నాయకులుగా ఎదిగి నిజాయితీతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి ప్రజలకు సేవా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్బంగా జిల్లా విద్యాధికారిగా రమావత్ మహేశ్వరి, మండల విద్యాధికరిగా రమావత్ కిషోర్, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులుగా బానావత్ సంగీత, పెదానోపాధ్యాయులుగా రమావత్ హర్షకుమారి, ఉపాధ్యాయులుగా వంశీ, మధుమతి, మధుశ్రీ,సాయికుమార్, అర్జున్, గుగులోతు అంజలి, సాత్విక్ తమ ఒకరోజు విదులను సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి, ఉపాధ్యాయులు సంధ్య, గంగమ్మ విద్యార్థులను అభినందించి బహుమతులను అందించారు.




### మిర్యాలగూడ నియోజకవర్గంలో ఏ ఒక్కగ్రామంలో

# తాగునీటి సమస్య ఉండకూడదు

◆ ఎన్ని సమీక్షలు చేసిన పనులలో అలసత్వం◆ ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి, మార్చి 4:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో తాగు నీటి సమస్య ఉండకూడదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డబ్లుఎస్, మిషన్ భగీరథ, నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు అధికారులతోసబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా కరెంట్ కోత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపీడిఓలు ఎం.శేషగిరిశర్మ, శ్రీనివాస్ మూర్తి, విజయకుమారి, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, నీటిపారుదల, మిషన్ భగీరథ, ఆర్డబ్లుఎస్, మున్సిపల్ శాఖల డిఇఇలు గోపినాథ్, ఎండి. అన్వర్, వెంకట్ రెడ్డి, వెంకన్న, విద్యుత్ డిఇ శ్రీనివాస్ సుధీర్ కుమార్, ఎడిఇ కె.రవికుమార్, ఎఇఇ రవీందర్ రెడ్డిలున్నారు.అనంతరం దామరచర్ల మండలంలో ఇండియన్ సిమెంట్, అంబుజా సిమెంట్(పెన్నా) యాజమాన్యంతో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడుతూ ఇండియన్ మరియు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పరిసరాల్లో ఉన్న ప్రతీ గ్రామంలో త్రాగు నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకోవాలని సూచించారు. పరిసరాలలో ఉన్న గ్రామాలకు కావాల్సిన విద్య, వైద్య మౌలిక వసతులు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా గ్రామాలకు అందజేయాలని సూచించారు.దామరచర్ల మండలంలోని వాడపల్లి, ఇర్కిగూడెం, గణేష్ పాడ్, శూన్యపాడు గ్రామాలలో త్రాగు నీరు లేక ప్రజలుల్ ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామాలలో తమ సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉచితంగా ఆర్ఓ వాటర్ కిట్స్ పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం అధికారులతో కలసి వాడపల్లి మిషన్ భగీరథ ప్లాంట్ లో ఫిల్టర్ బెడ్ పరిశీలించారు. దామరచర్ల మండలం చుట్టూ గ్రామాలకు నీటి కొరత లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట దామరచర్ల తహసిల్దార్ జవహర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం



**సూర్యాపేట-నవభూమి :** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణకు బీజేపీ తీవ్ర అన్యాయం చేసిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జానవెస్లీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షనహాల్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మికవర్గాలకు నిధుల కేటాయింపుల విషయంలో మొండిచేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితు లు, బలహీన వర్గాలు, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్య క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. రైతులకు రూ.10 వేల కోట్లు, ఎరువులకు రూ.11వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశా రు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీల అమలుకు అనుగుణంగా కేటాయింపు లు ఉండాలని కోరారు. ఈ నెలలో ప్రజాసమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించి ఆయా సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ కార్మికుల పరిస్థితి దారుణం గా ఉందని వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సరైన జాగ్రత్తలు పాటించి ఉంటే ప్రమా దం జరిగి ఉండేది కాదన్నారు. ఎస్ఎల్‌బీసీ ఘటనపై నిపుణులతో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ముందుగా పార్టీ జెండాను సీనియ ర్ నాయకుడు బాబుసాహెబ్ ఆవిష్కరించారు. అదేవిధంగా పట్టణంలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురా లు మల్లు లక్ష్మి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి నా యకులు యాదగిరిరావు, పాండు, ముల్కలపల్లి రాములు, మట్టిపల్లి సైదు లు, కోట గోపి, చెరుకు యాకలక్ష్మి, కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి



**సూర్యాపేట-నవభూమి :**మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకొని భావితరాలకు అందించాలని జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి శ్రీవిద్యాశంకర భారతిమహాస్వా మి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత దేవాలయం లో జీవధ్వజయంత్ర పునఃప్రతిష్ఠా మహోత్సవంలో ఆయన మాట్లాడారు. దేవాలయంలో భగవంతుడికి ప్రతిరూపంగా,దేవాలయానికి నాభిలా ధ్వం జస్తంభం ఉంటుందన్నారు. భగవంతుడు తన శక్తినంతా ధ్వజస్తంభం లో లీనం చేస్తాడన్నారు. ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెంపొందించేలా దే వాలయాలు ఉంటున్నాయన్నారు. ప్రపంచ దేశాలు ఎంతగానో ఆచరించే మన దేశ సంస్కృతిని ప్రతి ఒక్కరూ భావితరాలకు అందించాలన్నారు. అంతకుముందు దేవాలయంలో మంటప ఆవాహన దేవతల పూజలు, హోమం, జపం, రుద్రహోమం, మంగళనీరాజనం నిర్వహించారు. దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్‌గు ప్తా, పానుగంటి చంద్రమౌళి, దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా,బ్రహ్మాండ్లపల్లి మురళీదర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.